batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
30 సెప్టెంబర్ 2026
బుధవారం
తాజా వార్తల సద్దిమూట

## తెయూ ఇంటర్ కాలేజీ చెస్ విజేతలను
# అభినందించిన వీసీ

తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ కాలేజీ చెస్ కాంపిటీషన్ లో విజేతలుగా నిలిచిన కుమారి హర్షిత(నిషిత డిగ్రీ కాలేజీ), నవ్యజ్యోతి (జిజి కాలేజీ),

– డిచ్ పల్లి, బతుకమ్మ

మిగితా..4 లో



## ఫోటో తీస్తే ...

అక్రమ అనుమతులపై చర్యలు లేవు
బల్ధియా ఆదాయానికి గండికొట్టిన
యాక్షన్ నీల్

డూబ్లికేట్ పర్మిషన్ లను ఇచ్చిన వారిపై పోలీసులకు
ఎందుకు ఫిర్యాదు చేయరు
జామాబాద్ టౌన్ ప్లానింగ్అధికారుల వ్యవహార శైలి
అనుమానస్పదం?

# కాసులే కాసులు

నిజామాబాద్ బల్ధియా అవినీతికి కేరాఫ్ అన్నది ఎవ్వరో కాదు నిజామాబాద్ నగర నియోజకవర్గం నుంచి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా ఎంపికైనా ధన్ పాల్ సూర్యనారాయణ. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నా ఖర్చు మాత్రం నిల్ అని కార్పొరేషన్ డేవలప్ మెంట్ ఎక్కడ వేసిన గోంగలి అక్కడే అని మున్సిపల్ కార్పోరేషన్ ఎదుట బిజేపి పోరుబాట పేరిట నిర్వహించిన నిరసనలో వాఖ్యలు చేశారు. నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారుల మొదటి ప్రాధన్యత అక్రమ వసూళ్ల సూత్రదారులకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టార్గెట్ అనేది జగమెరిగిన సత్యం. టౌన్ ప్లానింగ్ పై దాడుల కోసం అవినీతి నిరోధక శాఖ కాచుకకూర్చుంది. ఇది వరకు ఆకస్మీక తనిఖీలను చేయగా డీసీపీతో పాటు ఏసీపీలు బదిలీలతో అ స్థానాలు ఖాళీలయ్యాయి. నిజామాబాద్ కార్పొరేషన్ కు ఒక ఏసీపీని నియమించిన అయన సెలవులో వెళ్లి మళ్లీ తిరిగి చూడనే లేదు. దానితో టౌన్ ప్లానింగ్ విభాగం అస్థవ్యస్థంగా మారింది...నిజామాబాద్ నగర పాలక సంస్థకు గుండె కాయాలాంటి టౌన్ ప్లానింగ్ కు అధికారులు లేరు. మాస్టర్ ప్లాన్ లేదు. దానితో పాత ప్లాన్ ప్రకారం నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. పర్మిషన్ ల సమయంలో నిబంధనలకు నిళ్లొదిలిన, ఆక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నబల్ధియా అధికారులు చోద్యం చూస్తున్నారు. వన్ టైం పాస్ వర్డ్, ఓటిఆర్ అంతా ఇప్పుడు కార్పొరేషన్ లో కాసులు కురిపిస్తున్నాయి. సంబంధిత యజమాని చేయాల్సిన దరఖాస్తులను ఓటిఆర్ ద్వారా ఓ చైన్ మెన్ కనుసన్నులలో జరుగుతున్నాయి. వసూళ్ల వ్యవహారంను ఒక ప్రైవేట్ బిల్డర్ వద్ద పని చేసే వ్యక్తి చూస్తున్నట్టు తెలిసింది. ఏసీబీ నజర్ ఉండటంతో టౌన్ ప్లానింగ్ శాఖలో అధికారుల ఓటిఆర్ ప్రాతిపాధికగా పనులు చేస్తూ ప్రైవేట్ వ్యక్తి ద్వారా వసూళ్ల కార్యక్రమం జరుగుతున్నట్టు తెలిసింది. ఎందుకంటే రెండు సంవత్సరాలుగా తీవ్రంగా ఏసీబీ కన్నేయడంతో తమ చేతికి మట్టి అంటకుండా వసూళ్ల కార్యక్రమం నిరాటకంగా సాగుతుంది.

– నిజామబాద్, బతుకమ్మ

2 లో




## తుమ్మడిహెట్టి బ్యారేజి నిర్మాణానికి
# మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి

### కేంద్ర జలశక్తి మంత్రికి
### సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్. పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి తెలిపారు.

– హైదరాబాద్, బతుకమ్మ

ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో జల్ శక్తి మంత్రి పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ం152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని వివరించారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్తు వినియోగం, విద్యుత్తు వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,డిండి ఎత్తిపోతల పథకం,సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు, గౌరవెల్లి రిజర్వాయర్‌కు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని తెలిపారు.

2 లో

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న
# సినీ హీరో నాని





మలుగు జిల్లా కేంద్రంలోని సమ్మక్క సారలమ్మను సినీ హీరో నాని దర్శించు కున్నారు. ఇటీవల విడుదలైన నాని చిత్రం ప్యారడైజ్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. దీంతో చిత్ర యూనిట్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల, హిరో సంపూర్ణేష్ బాబు తో కలిసి హిరో నాని మేడారం సమ్మక్క సారల మ్మను దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవార్లకు దర్శనం చేసుకున్న అనంతరం హిరో నాని తులా భారం వేయించుకున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యన ఉన్న గట్టమ్మ దేవాలయం వద్ద ఆగి అమ్మవారిని దర్శించుకున్నారు.

– ములుగు, బతుకమ్మ

## రైతులకు రాష్ట్ర ప్రభుత్వం
## మోసపూరిత హామీలిచ్చింది

- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే
- అన్ని వర్గాలను విస్మరించాయి

2 లో



- బిజెపి కిసాన్ మోర్చా సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే ధన్ పాల్

## లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలి...

- అర్హులను గుర్తించాలి...



రుద్రూర్, బతుకమ్మ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు లేకుండా అర్హులను గుర్తించి లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలనీ గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము మాట్లాడుతూ.. రుద్రూర్ గ్రామంలో 150 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితాలో అవకతవకాలు ఉండడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి సలహా మేరకు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 488 దరఖాస్తులు వచ్చాయని, గ్రామ సభ ఏర్పాటు చేసి కుల సంఘాల ఆధ్వర్యంలో కులాల వారిగా పేర్లు కేటాయించి లబ్ధిదారుల జాబితాను తయారు చేసి తహసిలార్ కు అందించామని పేర్కొన్నారు. కానీ లబ్ధిదారుల జాబి తాలో కొందరు అనర్హుల పేర్లు వచ్చాయని, అద్దె అద్దె బిల్డింగ్లలో నివాసం ఉంటున్న అర్హుల పేర్లు నా3 లలోవచ్చాయని, నా3 అంటే అనర్హులుగా పరిగణించబడతారన్నారు. దీంతో లబ్ధిదారులు అయోమయానికి గురవు తున్నారని పేర్కొన్నారు. కావున అసలైన లబ్ధిదారులను గుర్తించి అర్హుల కు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చూడాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ నిస్సార్, నాయకులు మొద్దుల నర్సయ్య, సయ్యద్, వార్డు మెంబర్ రవి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం 77వ సర్వసభ్య సమావేశం..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : బోధన్ చేనేత సహకార సంఘం 77వ సర్వసభ్య సమావేశం మంగళవారం రుద్రూర్ బ్రాంచ్ కార్యాలయంలో చైర్మన్ లోల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు, చేనేత కార్మికుల సమస్యలు, ఉపాధి అవకాశాలపై సభ్యులు చర్చించారు. చేనేత రంగంలో మరింత నైపుణ్యం పెంపొందించడంతో పాటు కార్మికులకు ఉపయోగకరంగా ఉండేలా ఉచిత చేనేత శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టరర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో విజయ్ కుమారి సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారుల జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితాలో ఎలాంటి అవకతవకాలకు పాల్పడకుండా పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ కు సూచించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకంగా వ్యవహరించి అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఆర్డివో సూచించారు.

# వర్గ పోరాటాల ద్వారానే కుల వ్యవస్థను కూల్చుదాం

ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్.

సిరికొండ, బతుకమ్మ :వర్గ పోరాటాల ద్వారానే కుల వ్యవస్థను కూల్చుదామని అఖిల భారత ఐక్యరైతుసంఘం (ఏఐయుకెఎస్)రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్ అన్నారు. మండలం లోని గడ్కోల్ గ్రామం లో పీడీఎస్ యు - పీవైఎల్ - పీఓడబ్ల్యూ ల ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 154 సంవత్సరాల సందర్భంగా " కుల నిర్మూలన " సధస్సు ను ఏఐపీకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో మహాత్మ జ్యోతిరావు బాపూలే 1873లో సత్యసోధక్ సమాజ్ సంస్థను ఏర్పాటు చేసి, శూద్రులు, అతిశూద్రులు విద్యకు దూరం కావడం వలన కుల వ్యవస్థలో బానిసలుగా మారారని పూలే నమ్మారన్నారు . క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే అనగారిన వర్గాల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారనీ, పూలే, సావిత్రిబాయి నిమ్న కులాల వారికి సమాన హక్కులు కల్పించడం, దోపిడి పీడనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు . అంటరానితనంపై దళిత సామాజిక వర్గాల ప్రజలను ఐక్యం చేసి లింగ వివక్షతపై మంచి నీటి సమస్యలపై పోరాడారన్నారు.గులాంగిరి గ్రంథం! ద్వారా సమాజంలో కుల వివక్షత బానిసత్వానికి ఏ విధంగా దారితీసిందో చారిత్రక ఆధారాలతో ఎండగట్టారని తెలిపారు. తమిళనాడులో ద్రావిడ ఉద్యమ పితామహుడుగా పేరొందిన తంతై ఈ. వి రామస్వామి 1879 - 1973 కుల నిర్మూలనకు హేతుబద్ధమైన విప్లవాత్మక మార్గాలను ఎంచుకున్నారని వివరించారు . 1925లో కులాధిపత్యాన్ని, మూఢనమ్మకాలను అంతం చేయడానికి వెనుకబడిన వర్గాలలో ఆత్మగౌరవ ఉద్యమాలు చేపట్టారన్నారు . పేర్ల నుండి కుల గుర్తింపు తొలగింపు, ఆత్మగౌరవ వివాహాలు వంశపార పర్య విద్య పై పోరాటాలు చేశారని తెలిపారు. కేరళలోని వైకోం ఆలయ వీధుల్లో దళితుల నడకపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడానికి పోరాటం చేసి విజయం సాధించారన్నారు . శతాబ్దాల కాలం నుండి సమాజంలో కుల నిర్మూలన కొరకు అనేక సంస్కరణ ఉద్యమాలు జరిపినప్పటికీ వేల సంవత్సరాల నుండి వేళ్ళనికొని ఉన్న కుల వ్యవస్థ మారలేదని పేర్కొన్నారు . కార్ల్ మార్క్స్ భారతదేశంలో కుల వ్యవస్థ పై, దాని నిర్మూలనపై తన చారిత్రక భౌతికవాదం సిద్ధాంతం ఆధారంగా విశ్లేషణ చేశారన్నారు . 1853లో ది ఫ్యూచర్ రిజల్ట్స్ ఆఫ్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే వ్యాసంలో తన ప్రసిద్ధ గ్రంథంలో దాస్ కాపిటల్ లో కుల వ్యవస్థ గురించి రాశారన్నారు . కుల వ్యవస్థ అనేది కేవలం మతపరమైన నమ్మకం కాదనీ , అది ఆర్థిక పునాది కలిగిన వంశపారపర్య శ్రమ విభజన అన్నారు. ఉత్పత్తి సాధనాలతో, సాంకేతికలో మార్పులు వచ్చినప్పుడు పాత శ్రమ విభజన ( కులం) దానంతట అదే బలహీనపడుతుందని మార్క్స్ అన్నారన్నారు. నేటి పెట్టుబడి దారి సమాజంలో మార్క్సిజం ,



లేనింజం, మావో ఆలోచన విధానం సిద్ధాంతంతో వర్గ పోరాటం ద్వారానే కుల వ్యవస్థ అంతం అవుతుందని గౌస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం. ఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం, సిరికొండ ధర్పల్లి మండల సంయుక్త కార్యదర్శి ఆర్.రమేష్ లు, అధ్యక్షత వహించిన ఇ రమేష్, వేదిక పై ఆశీనులు ఆయినా గడ్కోల్ గ్రామ కార్యదర్శి ఎం లింబాద్రి, టీయుసీ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె రాజేశ్వర్, ఏఐయుకెఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.బాబన్న, జిల్లా నాయకురాలు పి.రమ, , సిరికొండ మండల ప్రధాన కార్యదర్శి ఇ జమున, పాల్గొన్న డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత, మండల అధ్యక్షురాలు బి లావణ్య, సీపీఐ(ఎం. ఎల్)మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్,బి కిషోర్, ఎం నారగౌడ్, పీఓడబ్ల్యూ నాయకురాలు ఎస్ గంగామణి, టీయుసీఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం అనీస్, జిల్లా నాయకులు ఎస్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిరిసిల్లకు ముఖ్యమంత్రి రాక

సిరిసిల్ల, బతుకమ్మ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాలేజి గ్రౌండ్ లో హెలిఫ్యాడ్ ఏర్పాటు చేశారు. పాత బస్టాండ్ నుంచి చంద్రంపేట్ వరకు కారులో వెళ్లనున్నారు. మంగళవారం సీఎం రాక సందర్భంగా పోలీసు శాఖ రోప్ పార్టీతో రిహార్సల్స్ నిర్వహించారు. సీఎం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీశైలం, కటకం మృత్యుంజయం, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మానకొండూరు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు.





# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చింది

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారులు పై వచ్చిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం నిజామాబాద్ అర్బన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒకటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు వేల ఆర్థిక సాయం, రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే ఉంటుందని, వరి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. కేవలం రైతులనే కాకుండా మహిళలకు, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎల్ నినో ప్రభావం రాష్ట్రం పై తీవ్రంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. సమయం దాటిన తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెప్పడం విడ్డూరమన్నారు. అప్పటికే రైతులు వరి వేసుకున్నారని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ పోసి ప్రక్షాళన అంటూ లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారు కానీ రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ వ్యవహరించిన మాదిరిగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాల్లో తన వాటాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే చేస్తున్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బోధన్ నుంచి జగిత్యాల వరకు 320 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ



చేపట్టడం అభినందనీ యమని చెప్పారు కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి,హరీష్ రెడ్డి, సుగంధం హరీష్, పద్మా రెడ్డి,కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,బంటు రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ఓబీసీ మోర్చరాష్ట్ర ప్రతినిధి స్వామి యాదవ్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వనిత, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జస్పాల్ సింగ్, యువ మోర్చ రాష్ట్ర సహా కోశాధికారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో తీస్తే .... కాసులే కాసులు

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు టౌన్ ప్లానింగ్ లో పనిచేసే కొందరు ఫీల్డ్ విజిట్ చేసి నిర్మాణ పనుల ఫోటో తీశారు అంటే కాసులు ఇవ్వాల్సిందే. లేదు కూడదంటే సవాలక్ష నిబంధనలు పేరు చెప్పి పనులను నిలిపివేయాలని ఒత్తడి షరా మామూలుగా మారింది. పోని పనులు నిలిపివేయాలని నోటిసులు అంటే ముఖం చాటేస్తున్నారని వినికిడి.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ లో ఓ వ్యక్తి ప్రైవేట్ బిల్డర్ ద్వారా ఇంటి నిర్మాణం కోసం దరాఖాస్తు చేశారు. రూ.3.50 లక్షను వసూలు చేసిన బిల్డర్ వారికి ఒక పర్మిషన్ లేటర్ ఇచ్చాడు. దానితో సంబంధిత ప్లాట్ యాజమాని హౌస్ లోన్ కు దరఖాస్తు చేసుకున్నాడు. కానీ అది ఆన్ లైన్ లేదని అది డూప్లికేట్ పర్మిషన్ అని బ్యాంక్ అధికారులు తెల్చేశారు. ఏకంగా బల్దియా అధాయానికి గండికొట్టి నకిలీ బిల్డింగ్ పర్మిషన్ లేటర్ లను తయారు చేసిన ఇంజనీర్ పై చర్యలు తీసుకోలేదు. మరో వ్యక్తి తాను కొనుగోలు చేసిన స్థలం కంటే ఎక్సేస్ లో నిర్మాణ పనులు చేపట్టారు. దానితో అనుమానం వచ్చిన పక్క ప్లాట్ యజమాని నిలదీయడంతో తనకు బల్దియా ఇచ్చిన పర్మిషన్ లేటర్ ఇచ్చినట్లు తెలుపడంతో ఖంగుతిన్నారు. బల్దియాలోనీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆఫ్ లైన్ రికార్డులు, ఆన్ లైన్ రికార్డులు పరిశీలించకుండానే అనుమలు మంజూర్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నులలో డూబ్లికేట్ ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ లాంటి పర్మిషన్ లను ఇస్తున్నారని అందుకే వారిపై చర్యలు తీసుకోవడం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని విమర్శలు ఉన్నాయి.

## తుమ్మడిహెట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి

కేంద్ర జలశక్తి మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం వద్ద పెండింగ్లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. డీపీఆర్ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని తెలిపారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని పాటిల్ని ముఖ్యమంత్రి కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ. 4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ,?ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్,సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంఈఓచే ఎఫ్ఎల్ఎన్ పరిశీలన



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ దక్షిణ మండల విద్యాశాఖ అధికారి సాయి రెడ్డి నగరంలోని జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 9 గంటలకు ప్రార్థన సమయంలో పాల్గొని ఎఫ్ ఎల్ ఎన్ పై విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో విద్యార్థుల స్థాయి సామర్థ్యాలను పరిశీలించారు వ్యక్తిగతంగా విద్యార్థులను ఇంగ్లీష్ పదాలను చదివించి ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా పరీక్షించారు బొమ్మలను చూపిస్తూ జవాబులను రాబట్టి ఆ పదాల స్పెల్లింగ్లను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో ఆయా సబ్జెక్టులకు సంబంధించి చార్టులను పరిశీలించారు. సీ గ్రేడ్ పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని టి ఎల్ ఎం ద్వారా బోధించి ఆయా సబ్జెక్టులో ఉన్న సామర్థ్యాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి పిల్లవాడు చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలు చేసే విధంగా సంసిద్ధులు చేయాలని రెమిడీయాల్ క్లాసుల ద్వారా బోధన మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఎం ఈ ఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్. ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలక్ష్మి, మమత, నందిని, సంతోష్ పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

హైదరాబాద్, బతుకమ్మ : పీసీసీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సెక్రటేరియట్ అధికారులతో చర్చించి?సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, వినయ్ కుమార్,కడారి జనార్ధన్, సామ్యూల్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



# తెయూ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డా. యం. సత్యనారాయణ రెడ్డి

డిచ్ పల్లి, బతుకమ్మ : తెలంగాణ వర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతి డా.మావురపు సత్యనారాయణ రెడ్డి ని వైస్ ఛాన్సలర్ టి.యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఎం.యాదగిరి సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా నియామిస్తూ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. సత్యనారాయణ రెడ్డి గతంలో అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా, పబ్లికేషన్ సెల్, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ లకు డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వైస్ ప్రిన్సిపాల్ గా భాద్యతలు అప్పగించిన వీసీకి, రిజిస్ట్రార్ కు కృతజ్ఞతలు తెలిపారు. డా.సత్యనారా యణరెడ్డిని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డా.పున్నయ్య, డా.మోహన్ బాబులు, ట్రెజరర్ నాగరాజు, డా.పాత నాగరాజ్, పిఆర్ఓ డాక్టర్ రమణాచారి, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ బోయపాటి శిరీష, బోధనేతర సిబ్బంది, అకాడమిక్ కన్సల్టెంట్లు అభినందించారు.




# బస్తీ దవఖానా టీహబ్ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ వో



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ పట్టణంలోని మిర్చి కాంపౌండ్ లోని బస్తీ దవఖానా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలోని టార్గెటివ్ కేర్, తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవఖానా ఔషధారణ స్టాకు రిజిస్టర్, ఔషధాల పంపిణీ రికార్డులను, ?ఎన్ సి డి స్క్రీనింగ్ రికార్డులను, ఫాలో అప్ రిజిస్టర్ లను, హాజరు పట్టికను, రిఫరల్ సర్వీసెస్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఔషధారణ స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్లు ఇతర రికార్డులు అసంపూర్తిగా ఉండరాదని ,జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు వంద శాతం పూర్తి చేయాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, దవఖానాకి వచ్చే రోగులతో మర్యాదగా గౌరవంగా ప్రవర్తించాలన్నారు. ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి ఆవరణలోని పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించి నొప్పి నివారణ మందులు అందుబాటులో ఉండాలని, నర్సింగ్ కేర్, స్టాప్ డ్యూటీ రోస్టర్ అనుగుణంగా విధులు నిర్వహించాలని, సమయానికి విదులకు హాజరుకావాలన్నారు. అదేవిధంగా తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ షాంపుల్స్ సేకరణ పెంచాలని, ఏజెంట్స్ స్టాక్ పొజిషన్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఔషదాలని అందుబాటులో ఉంచాలని, రిపోర్టులను సమయానికి రోగులకు చేరవేయాలని సిబ్బందికి తెలియజేశారు. తనిఖీ సమయంలో బస్తీ దవఖానా సిబ్బంది, పాలియేటివ్ కేర్ నందు డాక్టర్ చైతన్య??టీ హబ్ వైద్యురాలు డాక్టర్ దివ్య వైద్య సిబ్బంది ఉన్నారు.



# లబ్ధిదారుల ఎంపికలో అసలైన నిరుపేదలను గుర్తించాలి...

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితాలో అనర్హ పేర్లు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : లబ్ధిదారుల ఎంపికలో అసలైన నిరుపేదలను గుర్తించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ.. రుద్రూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఇదివరకే 483 దరఖాస్తులు ఇవ్వగా, తహసీల్దార్ 285 మంది లబ్ధిదారులను ఎంక్వయిరీ చేయగా అందులో 11, 12, 13 గ్రేడ్ గా డివైజ్ చేసిన వాటిలో చాలా అవకతవకలు జరగడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అసలైన నిరుపేదలను గుర్తించాలన్నారు. ఇల్లు ఉన్నవారు పొలం ఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారని వారిని నా1, నా2 లిస్టులో చేర్చారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. కావున తహసీల్దార్ ప్రజల ఆరోపణలు పరిగణలోకి తీసుకోని సంబంధిత అధికారులతో ఎంక్వయిరీ చేయించి చాలా కఠినంగా వ్యవహరించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి అండగా నిలవాలని భారతీయ జనతా పార్టీ రుద్రూర్ మండలం తరపున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, నాయకులు కటికే రామ్ రాజ్, పటేల్ ప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరు ప్రశాంత్ గౌడ్, అంబం సర్పంచ్ కుర్లేపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయిప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థాన్



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 3 కే వాక్‌థాన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం నగరంలోనికంఠేశ్వర్ బైపాస్చౌరస్తా నుంచి ఎల్లమ్మ గుట్ట లో మెడికవర్ హాస్పిటల్స్ వరకు ఈ వాక్‌థాన్కొనసాగింది. వాక్ థాన్ ను మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. సందీప్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సందీప్ రావు మాట్లాడుతూ గుండెఆరోగ్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రతిరోజూనడక, వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చునితెలిపారు. కార్డియాలజిస్ట్ డా. జగదీష్ చంద్ర బోస్ మాట్లాడుతూ గుండె సంబంధితసమస్యలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్యులను సంప్రదించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్డియో థొరాసిక్ సర్జన్ డా.రాకేష్ మాట్లాడుతూ గుండె జబ్బుల పై ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. సెంటర్హెడ్ కె. స్వామి మాట్లాడుతూ ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ వాక్‌థాన్ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అన్ని ఆధునిక వైద్య సదుపాయాలుఅందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్డియాలజిస్టులు డా.రవికిరణ్, డా.వరీస్అలీ, సతీష్ యూరాలజిస్ట్ తో పాటు ఇతర వైద్యులు, మెడికవర్హాస్పిటల్స్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు




# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు ఎమ్మెల్యే స్థల పరిశీలన



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అర్బన్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలని ప్రభుత్వానికి అనేకసార్లు కోరడం జరిగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం గుండారం శివారులో స్థలాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలకు అవసరమైన 25 ఎకరాల స్థలం అర్బన్ లో కష్టతరమవుతుం దన్నారు. ఈ నేపథ్యంలో నగరానికి దగ్గరగా ఉన్న గుండారంలో పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే నగరంలోనూ మరో స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. నియోజకవర్గం విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే మొదటి దశలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు మంజూరయ్యా యన్నారు. రెండో దశలో అర్బన్ లోనూ మంజూరయ్యే లా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట రూరల్ తహసీల్దార్ వినయ్ సాగర్,టీఎస్ఈడబ్ల్యూఐసీ ఈఈ రవీందర్,బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,జ్యోతి మురళి,ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నందిపేట్. బతుకమ్మ. నిజామాబాదు జిల్లా డొంకేశ్వర్ గ్రామానికి చెందిన మాడబోయ్ కట్ట గణేష్ వ”37 రోజు మాదిరిగా సోమవారం రోజున ఎస్సారెస్పి బ్యాక్ వాటర్ లొ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగినట్లు పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగ గజ ఇతగాళ్లతో గలించిన ఆచూకీ లభించకపోవడం తో మంగళవారం ఉదయం 7గంటలసమయం లొ గంగా సముందర్ గ్రామ శివారులోని గంగ నది లొ శవమై తేలుతూ కనిపించాడని అతని భార్య కట్ట కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ వినయ్ తేలిపారు.

# బదిరులకు అండగా ఉంటా

## అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లాలోని బదిరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందంర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బధిరులకు మేథోశక్తి ఎంతో ఉంటుందన్నారు. సామాన్యులకు ధీటుగా పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్ళడం అభినందనీయ మన్నారు. బదిరులుగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడటం సంతోషంగా ఉందన్నారు. లోపాన్ని పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుంటూ పోవాలని విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మహేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,జ్యోతి మురళి,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ రైల్వే స్టేషన్ రైల్వే కాలనీల్లో నీటి నాణ్యత తనిఖీలు

## 531 నీటి నమూనాలు తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సీఆర్) పరిధిలో ప్రయాణికులు, రైల్వే వ్యవస్థకు సురక్షితమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ డివిజన్ పరిధిలోని నిజామాబాద్ రైల్వే స్టేషన్, అనుబంధ రైల్వే కాలనీల్లో తనిఖీలు నిర్వహణ, చర్యలు, నీటి నాణ్యత పర్యవేక్షణను మరింత బలోపేతం చేసింది. 21 ఆగస్టు నుంచి 28 సెప్టెంబర్ వరకు నిజామాబాద్ రైల్వే స్టేషన్ , రైల్వే కాలనీల్లో సేకరించిన 531 నీటి నమూనాలు తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నీటి నాణ్యత పై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ తాగునీరు ఎటువంటి కలుషితానికి గురికాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్లలో సరఫరా చేసే తాగునీరు ఇండియన్ రైల్వేస్ మెడికల్ మాన్యువల్ లో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తరచుగా పరీక్షలు , పర్యవేక్షణ చేపట్టడం ద్వారా జోన్ వ్యాప్తంగా ఇదే స్థాయి అప్రమత్తతను కొనసాగించా లని అధికారులు, పర్యవేక్షకు లను ఆయన ఆదేశించారు. ప్రయాణికులు, రైల్వే కాలనీ నివాసితులందరికీ శుభ్రమైన, సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీల్లో భూగర్భ జల వనరులు, మున్సిపల్ నీటి సరఫరా, నీటి నిల్వ సదుపాయాలు, క్లోరినేషన్ ప్రక్రియలు, నీటి పంపిణీ వ్యవస్థలను పరిశీలిస్తున్నారు. నీటి నాణ్యతపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం, అవశేష క్లోరిన్ స్థాయిలను ప్రతిరోజూ తనిఖీ చేయడంతో పాటు నీటిలో ఈ.కోలీ వంటి కలుషితాల ఉనికిని గుర్తించేందుకు క్రమం తప్పకుండా బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 134 తాగునీటి నమూనాలను బ్యాక్టీరియాలాజికల్ పరీక్షలు నిర్వహించగా, ఏ ఒక్క నమూనా కూడా అసురక్షితంగా గుర్తించబడలేదు. అలాగే ఏ నమూనా కూడా ఈ.కోలీ పాజిటివ్‌గా గుర్తించబడలేదు. ఇంజినీరింగ్, వైద్య విభాగాల అధికారులు సంయుక్తంగా తాగునీటి వనరులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్లు, హై లెవల్ రిజర్వాయర్లును తనిఖీ చేశారు.

# తెయూ ఇంటర్ కాలేజీ చెస్ విజేతలను అభినందించిన వీసీ

శిరీష (శ్రీ రాఘవేంద్ర బి.పి.ఈడికాలేజీ), నిహారిక, దీక్షిత (టీజీఎస్ఆర్ డీసీ ఉమెన్స్ నిజామాబాద్)లను వర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.యాదగిరి రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కాపిటిషన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెయూ స్పోర్ట్స్ డైరెక్టర్ డా. బాలకిషన్, ఫీజికల్ డైరెక్టర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బి.అర్.నేత, ప్రొఫెసర్ బాలమణి, డాక్టర్. రమాదేవి, సదానందం, సంజీవరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నరేష్ లు పాల్గొన్నారు.

# అటవీ భూమి ఆక్రమణకు యత్నం - ఒకరి అరెస్టు




బతుకమ్మ:బిచ్కుంద:పిట్లం రేంజ్ పరిధిలోని బండపల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నంబర్ 325లో అటవీ భూమిని ఆక్రమించి దున్నేందుకు యత్నించిన వ్యక్తిని అటవీ శాఖ అధికారులు అరెస్టు చేశారు.పిట్లం మండలం గౌరారం తండాకు చెందిన నునావత్ రూప్ సింగ్, తండ్రి దేశా నాయక్ అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అక్కడ ఉన్న చెట్లను మొదళ్లతో నరికి వేస్తుండగా అటవీ సిబ్బంది గుర్తించారు.అటవీ శాఖ సిబ్బంది శ్రీనివాస్, హన్మండ్లు, సంతోష్ రెడ్డి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. రేంజ్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం బిచ్కుంద జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు.

# బోధన్ మున్సిపల్ సమావేశం రసాభాస

## ఆందోళనకు దిగిన ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు



బోధన్, బతుకమ్మ : బోధన్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ పద్మ శరత్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాలపై చర్చించకుండానే సమావేశాన్ని ఐదు నిమిషాల్లో ముగించడంపై ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళనకు దిగారు. ఇటీవల గణేష్ ఉత్సవాలకు ఖర్చు చేసిన రూ. 16 లక్షల నిధుల వివరాలు వెల్లడించాలని, స్లాటర్‌హౌస్ పనులు ఎందుకు ప్రారంభించలేదో చెప్పాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. తమ వార్డుల సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇలియాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవినీతి పెరిగిందని ఆరోపించారు. బీజేపీ కౌన్సిలర్ బాలరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం కౌన్సిలర్లు కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న సీఐ వెంకటనారాయణ కౌన్సిలర్లను సముదాయించి కమిషనర్‌ను అక్కడి నుంచి పంపించారు.



# పోలీసుల విధులకు ఆటంక పరచిన ఇద్దరికి జైలుశిక్షలు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : మోపాల్ పోలీసుల విధులకు ఆటంక పరిచి, అడ్డుకున్న ఇద్దరికి రెండు నెలలు, ఒక సంవత్సరం చొప్పున జైలుశిక్షలు విధిస్తూ నిజామాబాద్ రెండవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పాముజుల శ్రీనివాస్ రావు మంగళవారం తీర్పు చెప్పారని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గౌడ్ తెలిపారు. వివరాలు మోపాల్ మండలం బైరాపూర్ తాండా సర్పంచ్ నేనావత్ సిరిచంద్ తన కుమారుడు అదృశ్యం అయ్యాడని మోపాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్స్ సతీష్ తదితరులు 2019 జులై 20 న నిజామాబాద్ కు వెల్లి పరిశోధన చేస్తుండగా సర్పంచ్ సరిచంద్ వంద మంది ప్రజలతో కలిసి వచ్చి తన కొడుకు అర్జున్ అదృశ్యం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పోలీస్ స్టేషన్ ముందు బైటాయించారని వర్తమానం రావడంతో తిరిగి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాడు. నీ కొడుకు అదృశ్యం కేసులో వెళ్లామని, విచారణ జరుగుతోందని తెలిపిన వినకుండా సరిచంద్, బానోత్ రేణ, నేనావత్ అజయ్ తదితరులు పోలీసులను భూతు మాటలు తిడుతు, వీడియో తీస్తున్న విజయ్ కానిస్టేబుల్ ను తనను అడ్డుకుని విధులకు ఆటంక పరిచారని,అడ్డుకున్నారనే నేర ఆరోపణలు కోర్టు విచారణలో రుజువు కావడంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన సరిచంద్ కు రెండు నెలల జైలుశిక్ష, అడ్డుకున్నందుకు నేనావత్ అజయ్ కు సంవత్సరం జైలుశిక్ష విదిస్తూ జడ్జి శ్రీనివాస్ రావు తీర్పు వెలువరించారు. మిగతా ముద్దాయిలపై కేసు స్ప్లిట్ అఫ్ చేసి విచారించనున్నారు.

# గడప గడపకు గణపతి మండపం

## ఆత్మీయ ఆహ్వాన పత్రిక విజయవంతమైన తొలి దశ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రతి కుల సంఘంలోని యువత గణపతి, దుర్గామాత, ఇతర సామాజిక, ధార్మిక ఉత్సవాల్లో పాల్గొంటూ హిందూ సమాజానికి ఉపయోగపడే అమూల్యమైన అంశాలను తెలియజేసి సమాజంలో చైతన్యం తీసుకురావాలని గడప గడపకు గణపతి మండపం ద్వారా ఆత్మీయ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు గణపతి, దుర్గామాత ఉత్సవాల ఫౌండర్ డా.వినయ్ భాస్కర్ తెలిపారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం నుంచి పూజింపబడిన అక్షింతలు, కుంకుమ, విభూతితో కూడిన ఆత్మీయ ఆహ్వాన పత్రికను దాదాపు 400 గణపతి మండపాల ద్వారా 6,000కు పైగా కుటుంబాలకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డా. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆత్మీయ ఆహ్వాన పత్రిక ప్రధాన లక్ష్యం మండపాల సంఖ్య తగ్గాలి, మండపాల్లో భక్తుల సంఖ్య పెరగాలి, మట్టి వినాయకులను ప్రోత్సహించాలి, మన సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు జరగాలన్నారు. ఈ దిశగా తొలి దశలో కార్యక్రమం విజయవంతమైందన్నారు. నిజామాబాద్, జగిత్యాల, కమ్మర్‌పల్లి, నిర్మల్, హైదరాబాద్, సికింద్రాబాద్, అంబర్‌పేట్, వారసిగూడ, సైదాబాద్, దిల్‌సుఖ్‌నగర్ తదితర అనేక ప్రాంతాల్లో ఈ ఆహ్వాన పత్రికా కార్యక్రమంలో యువత, మండప నిర్వాహకులు, సమాజ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఆహ్వాన పత్రికను రాజాసింగ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరెడ్డి, ఖైరతాబాద్ గణపతి మండప నిర్వాహకులు రాజ్‌కుమార్ తదితర ప్రముఖులకు కూడా అందించినట్లు తెలిపారు. కుల సంఘాలు కేవలం తమ కుల ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ధర్మ పరిరక్షణ,సామాజిక సఖ్యత, ఆత్మీయ సంబంధాల నిర్మాణంలో కూడా ముందుండాలి అనే ఉద్దేశంతో వంజరి సంఘం ఈ కార్యక్రమాన్ని ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిందన్నారు. ఈ ప్రయత్నం వంజరి సంఘానికే పరిమితం కాకుండా, ప్రతి కుల సంఘం మరియు ప్రతి సమాజం ఇలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు ఒక మార్గదర్శకంగా నిలవాలి అనే ఆశయంతో ముందుకు సాగుతోందన్నారు. రేపటి సమాజం కోసం మన బాధ్యత, భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి?సమర్థవంతంగా నిర్వహిస్తూ కులసంఘాల ద్వారా ధర్మసేవకు కృషి చేసిన డాక్టర్ విజయభాస్కర్ ని రవీంద్ర యూత్, వంజరి యూత్ ఘనంగా సన్మానించారు.

# సైగలతో మాటల మూటలు విప్పుకునే దివ్యాంగులకు అండగా నిలుద్దాం

## సీనియర్ సివిల్ జడ్జి నీలిమ



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : మాటలు రానివారు, చెవులు వినబడని వారికి పౌర సమాజం తోడుగా నిలబడాలని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ కోరారు. నిజామాబాద్ నగరంలోని పాంగ్రబోర్గంలోని గ్రేసీ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంటల్ సర్వీసెస్ కార్యాలయం గ్రీన్ బిల్డింగ్ లో దివ్యాంగుల కోసం నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. మాటల మూటలను సైగలతో విప్పుకునే వారికి న్యాయసేవ సంస్థ అండగా నిలబడుతుందని తెలిపారు. చెవులు వినబడుకున్న ఎదుటివారు చేసే చర్యలతో వాటి అర్థాన్ని అర్థం చేసుకుని నడుచుకునే నేర్పరితనం వారికి ఉంటుందని అన్నారు. మూగ వారి సైగలలోని పరమార్థాన్ని పసిగట్టి మసలుకునే తెలివితేటలూ వారి సొంతమని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవ చేసుకునే మహాభాగ్యం న్యాయసేవ సంస్థకు లభించడం చిరస్మరణీయంగా నిలిచి పోతుందని జడ్జి నీలిమ అన్నారు. ఇ ఎన్ టి వైద్యుడు రజనీకాంత్, జనరల్ మెడిసిన్ డాక్టర్ సంజీవ్, డాక్టర్ శివాని, వీరస్వామి లు మాట్లాడుతూ పిల్లల దగ్గరికి న్యాయసేవ సంస్థతో కలిసివచ్చి వైద్యసేవలు అందించడం మరచిపోలే ని జ్ఞాపకాలుగా ఉంటాయని అన్నారు. ఎల్లవేళలా ఇలాంటి మంచి కార్యక్ర మాలకు చేదోడుగా నిలబడతామని వారు తెలిపారు. గ్రేసీ చైర్ పర్సన్ జ్యోతి కార్యక్రమానికి వచ్చిన అందరికి అభివాదాలు తెలిపారు.

# జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలి





### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, బతుకమ్మ : జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహించాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడం, సమాజానికి సరైన దిశానిర్దేశం చేయడంలో విలేఖరుల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ , పీజీ?కళాశాలలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ఎలాంటి ఆశలు, ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఒక వార్త సమాజంపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను పూర్తిగా నిర్ధారించుకోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం అత్యంత ముఖ్యమన్నారు. వార్తల విషయంలో నిజానిజాలను పరిశీలించి, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం జర్నలిస్టుల వృత్తిపరమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో మీడియా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియా విస్తరణతో సంఘటనలు జరిగిన వెంటనే సమాచారం ప్రజలకు చేరుతోందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు, మారుతున్న మీడియా రంగానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. జర్నలిస్టుల కోసం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని వృత్తిపరమైన పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా వ్యవస్థకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా వాస్తవాధారిత వార్తలను అందించాలని ఆకాంక్షించారు. బాన్సువాడలో జర్నలిస్టుల సంక్షేమానికి గతంలోనే ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎనిమిదేళ్ల క్రితమే బాన్సువాడలో సుమారు 60 మంది రిపోర్టర్లకు ఇళ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# తాళ్ల రాంపూర్‌లో విజిపిపి ప్రణాళిక రూపకల్పన కార్యక్రమం

### ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్

బతుకమ్మ,ఏర్గట్ల;మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (విజీపిపి) ప్రణాళిక రూపకల్పన కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది.గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులుమౌలిక వసతులు ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించి భవిష్యత్ అభివృద్ధి పనులకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని తాళ్ల రాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సామాజిక చిత్ర పటం మౌలిక వనరుల చిత్ర పటం రూపొందించి గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించి అలాగే గ్రామానికి అత్యవసరంగా అవసరమైన ప్రాధాన్యత కలిగిన



భవిష్యత్ అభివృద్ధి పనులను ప్రజల అభిప్రాయాల ఆధారంగా గుర్తించి ప్రణాళికలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ సహజ వనరుల పరిరక్షణ ఉపాధి అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్చించి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులను కూడా ప్రణాళికలో చేర్చడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి బి ప్రశాంత్ తెలిపారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ ప్రజల అవసరాలు ప్రజల అభిప్రాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా నిలిచింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి బి ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధి వినాయక్, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ కారోబార్ సాయిరాం,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏర్గట్ల లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

### బహుమతులు అందజేసిన ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్

### పత్యేక అవసరాలు గల విద్యార్థులకు క్రీడా పోటీలు

### ఎంపీడీవో వెంకటేశ్వర్లు

బతుకమ్మ,ఏర్గట్ల: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్గట్ల మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు.మండలపరిధి లోని గ్రామాల నుంచి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ,100 మీటర్ల పరుగు పందెం,స్పూన్ అండ్ మార్బుల్,మ్యూజికల్ చైర్స్, బ్రిక్స్ తదితర పలు రకాల క్రీడలు,వినోదాత్మక పోటీలు నిర్వహించారు.విద్యార్థుల్లో గెలుపోటముల కంటే ఆత్మవిశ్వాసం,ఆత్మస్థైర్యం, సమానత్వ భావనను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యేక అవసరాలు ఉన్నప్పటికీ విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు,ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్,ఏర్గట్ల మండల కాంప్లెక్స్ హెచ్ఎం కోమరగిరి కృష్ణాచారి,తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.భవిత పాఠశాలకు వచ్చే ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఏకరూప దుస్తులను స్పాన్సర్ చేసిన గోడిసెల ప్రశాంతికి ప్రత్యేక ఉపాధ్యాయులు బి, ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులను బుధవారం రోజున జిల్లా స్థాయి క్రీడా పోటీలకు తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





## జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా వర్ణం శ్రీధర్ ఎన్నిక..

కమ్మర్‌పల్లి,బతుకమ్మ:భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా వర్ణం శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన పార్టీ నాయకులకు శ్రీధర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ ఇన్‌చార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్,మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఓబీసీ మోర్చా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.



## నగరంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నగరంలోని కోటగల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూలాంగ్ చౌరస్తాలోని గోనెరెడ్డి కళ్యాణ మండపంలో వెనుక ప్రాంతంలోని కోటగల్లిలో పేకాట ఆడుతున్న సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.31 వేల నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడిలో ఏఎస్సై రవీంధర్, ఐడి పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లను గుర్తించండి...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 7వ, 8వ, 9వ, 10వ వార్డు మెంబర్లు మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొన్ని విషయాల్లో సర్పంచ్ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. మా ఐదుగురు వార్డు మెంబర్లను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వార్డులలో కొన్ని సమస్యలను పరిష్కరించారని, మరికొన్ని సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. కావున ఇప్పటికైనా సర్పంచ్ స్పందించి మా వార్డు మెంబర్లను గుర్తించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వార్డు మెంబర్లు దుర్కి రవి, బోజకొండ అనిల్, ఈర్వ లక్ష్మి, తాటిపాముల హరీష్ లు పాల్గొన్నారు.

## వడ్యాట్‌లో వీబీజీ రామ్ జీ ప్రణాళికా



మోర్తాడ్, బతుకమ్మ మోర్తాడ్ మండలం వడ్యట్ గ్రామం సామాజిక చిత్ర పటం, మౌలిక వనరుల చిత్ర పటం మ్యాపింగ్ వేసి ఎలాంటి పనుల ఎప్పుడు చేయాలి గ్రామనికి ఉపయోగ పడే పనులు గురుంచి వివరించడం జరిగింది. కార్యమం ఉదేశ్యం ప్రకారం రాబోయే 2026-27 మరియు 27-28 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తించి వివరించి చెప్పడం జరిగినది. గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ స్రవంతి, ఫీల్డ్అసిస్టెంట్ హన్మడ్లు, గ్రామ ప్రజలు వీబీజీ రామ్ జీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా...

### - తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు మతీన్..



రుద్రూర్, బతుకమ్మ : తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి అహ ర్నిశలు కృషి చేస్తానని తెలంగాణ రక్షణ సేన పార్టీ బాన్సు వాడ నియో జకవర్గ నాయ కులు షేక్ మతీన్ అన్నా రు. మంగళవారం రుద్రూ ర్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలోవిలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు షేక్ మతిన్ మాట్లాడుతూ.. గతంలో నేను టిడిపి పార్టీలో పనిచేశానని, తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన ట్లు ఆయన తెలిపారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ యూత్ అధ్యక్షులు షేక్ వసీమ్, పార్టీ నాయకులు అవాద్, ఖుద్దుస్, సమీర్, ఇర్ఫాన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.